# ఏకాంత.

మున్నారాజ్



అనూహ్యంగా బయటపడిపోయాను.

పదిహేను సంవత్సరాలుగా లోలోన మసలుతున్న లావా ఈ రోజు ఉబికింది. హిస్టీరియా వచ్చినదాన్లా అందర్నీ కేకలేసాను. ఇప్పుడు బాధనిపిస్తుంది.

ఇప్పుడైనా నేనెందుకు విచారించాలి? నా తప్పేముంది కనుక ? నా పెళ్ళి చేయండని నేనేనాడు ఎవర్నీ దేబిరించలేదే ! అలాంటప్పుడు ఆ ముసలివాడ్ని నాకెందుకు చూపించాలి. చూపిస్తే చూపించారు. అదిమంచి సంబంధం అని నన్ను వప్పించటానికి ప్రయత్నిస్తారా? రెండోవైపు నుంచి నామీద జాలి చూపుల ప్రసరణ ! పైగా ఆ వృద్ధ మన్మధుడికి ఇప్పటికీ ఒక సెటప్ ఉందని తెలిసి కూడా నన్ను వాడి ముందు చాపవేసి కూర్చోబెట్టే సాహసం చేస్తారా ?

బాగయింది. మంచిగానే అందరి మీద ఎగిరాను. ఇంకోసారి ఇలాంటి పిచ్చిపని చేయరు.

తలుపులు బాదుతున్న శబ్దం. పెద్ద తమ్ముడై ఉంటాడు. ఈ వెధవకు సెకండ్‌షో సినిమా చూడంది నిద్రపట్టదు. ఒక్కోడికో పిచ్చి.

నన్ను నేను ఓదార్చుకుంటూ, లోకాన్ని తిట్టుకుంటూ ఇంతరాత్రి ప్రతిరోజూ అంతర్మధనముతో ఉడికిపోవటం నా పిచ్చి.

ఎడతెగని ఆలోచన, నిద్రపట్టని రాత్రే - నరకమంటే. అయినా మా వాళ్ళకు నా పెళ్ళి ప్రస్తావన ఇన్ని సంవత్సరాలకు గుర్తుకు వచ్చిందేమిటబ్బా ?

'నీకు ముప్పది ఐదు. వాడికి యాభై. పెద్ద అంతరం ఏముంది ! అయినా ఇంతకన్నా మంచి సంబంధం వస్తుందనుకుంటున్నావా? పెద్ద నీలుగుతున్నావ్'. అమ్మ మాటలు గునపాల్లా గుండెల్లో దిగాయి

వీళ్ళను తగలెయ్యి. ఈ పాటి యవ్వనవంతుడు దొరకడట ! ఆ మొగుడు ముండాకొడుకు పారిపోయి దశాబ్దంన్నర దాటింది. ఇప్పటి వరకు వీళ్ళు చూసిన సంబంధం ఇదొక్కటేగా ! ఒకటికి పదూర్లు తిరిగి, పదిమందితో విచారిస్తే ఇంతకన్నా మంచి సంబంధాలు ఉన్నదీ లేనిదీ తెలుస్తుంది.

అరెరెరె. ఎంత హడావిడి చేసారు ! నేను 'ఊ!' అని ఉంటే ఈ పాటికి నా పెళ్ళి దానితో పాటు నా శోభనం కానిచ్చేసి ఉందురు. లోకం ముందు మాబాధ్యత నెరవేర్చాం అని కాలర్ ఎగరేసే వారు.

అయినా నాకో విషయం అర్థం కావటం లేదు. ఇన్ని సంవత్సరాలు ఈ సమస్యకు సంబంధించిన స్పృహే వాళ్ళలో కనిపించలేదు. అటువంటిది ఈ ఒక్కరోజులోనే వ్యవహార మంతా తేలిపోవాలన్నట్లు పరుగులు తీసా రెందుకు ? నా బాధ్యత బండరాయిని వాళ్ళ మనస్సులు ఒక్కరోజు కన్నా ఎక్కువ మోయలేవు కాబోలు.

ఏ విధంగానూ వీళ్ళకు నేనేమీ భారంగా లేనే. నా టీచరు నౌకరి కొండంత అండగా ఉంది. జీతం అంతా ఇంట్లోనే ఇస్తుంటిని. నాకు అయ్యే ఖర్చు కన్నా నా జీతమే ఎక్కువ. నేనుంటే వాళ్ళకే లాభం. మరెందుకు ఎవర్నో ఒకర్ని కట్టబెట్టి ఇంట్లో నుంచి గెంటాలని చూస్తారు. రెండోపెళ్ళయితే మాత్రం ఎవర్ని చూపిస్తే వాళ్ళను చేసుకోవాల్నా? శరీర పవిత్రత కొరకు ఇన్ని సంవత్సరాలు ఎంతో కష్టంతో నిగ్రహించుకున్నది ఎందుకు ? ఈ ముసలోడికి అప్పగించి ఇంకా చావటానికా. నేను మాత్రం ఏ టీనేజ్ కుర్రోడ్ని కోరుకోలేదే. అయినా వీళ్ళను అనేమి ప్రయోజనం. అంతా నా తల రాత.

అక్కయ్య పెళ్ళి చేసి నాన్న బాల్చీ తన్నేసాడు. అప్పో సొప్పో చేసి నన్ను ఘనంగానే అత్తింటికి పంపించాడు అన్నయ్య. ఆ మొగుడు ముండాకొడుకు వారం రోజులు తిరక్కుండానే కట్నం డబ్బులతో పరార్ ! గోడక్కొట్టిన బంతి లా వెనక్కొచ్చిన నేను. అప్పుడే ఒక మూల చాపవేసి చెల్లిని కూర్చోబెట్టారు. స్కూలు చదువులు వెలగ బెడుతున్న ముగ్గురు తమ్ముళ్ళు. వయస్సు పైబడిన తల్లి. బాధ్యతల భవిష్యత్తు భారతదేశ దరిద్రులు మీద రే తీసిన సినిమాలా స్మృతి పథంలో ఒకసారి మెదలగా అన్నయ్య పరార్. ఇక చూడండి మా కుటుంబ పరిస్థితి. సాగరగర్భం నుంచి పైకి రాగలం కాని ఇలాంటి బతుకు ఊబి నుంచి బయట పడగల మంటారా ?

పగలు అమ్మన్న మాటలు గుర్తొస్తుంటే పీక పిసికి చంపాలన్నంత కోపం వస్తున్నది.

'ఇన్ని సంవత్సరాలు ఉలుకు పలుకు లేకుండా బండరాయిలా ఉన్నావు. ఇప్పుడేమో ఈ సంబధాన్ని 'ఛీ' అంటున్నావు. అత్తింటి నుంచి వచ్చినప్పుడే ఆర్డరు వేయాల్సింది. ఏ యువరాజునో చూసి కట్టబెట్ట గలిగే వాళ్ళం. సగం వయస్సు ఉడిగింది. అర్ధ జీవితం గడిచింది. ఇప్పుడెవరు చేసుకుంటారే నిన్ను ! మహాఫోజు కొడుతున్నావ్ ! ఏడుపు, కోపం, బాధ మిళితమైన గొంతులో అమ్మన్న మాటలు అవి.

ఇంటికి మగదిక్కు లేక, మాకు అన్నం పెట్టటానికి, చదువులు చెప్పించటానికే కిందా మీదా పడుతున్న అమ్మను పెళ్ళి చేయమని నేనెలా అడుగుతాను ?

మగవాడి మోసానికి బలై, పెళ్ళనే చేదు అనుభవం రుచి చూసి వచ్చిన నేను పునర్వివాహాన్ని కోరుకునే మానసికస్థితిని అప్పుడు ఎలా కల్గి ఉంటాను ?

అయినా పెళ్ళి చేయమని నేను అడగటమేమిటి? ఉప్పుకారం తినే ఈ శరీరానికి అనుభవం కావాలని, అదొక బేసిక ఇన్‌స్టింక్ట్ అని అమ్మకు తెలియదా ! భర్తతోడు ప్రాధాన్యతను భర్త లేని అమ్మకు నేను వేరే చెప్పాలా ?

సరే ! అమ్మ పెద్ద మనిషి. ఈ విషయాలు స్ఫురణకు రాలేదనుకుందాం. మరి చెల్లి, తమ్ముళ్ళు ఏం చేసారు ?

పెద్దవాళ్ళయ్యారు. ఉద్యోగాలు సంపాయించారు. వారితో పాటు నేను కష్టపడి చదువుకుని ఉద్యోగం సంపాయించుకున్నాను. సో అందరం పెళ్లికి ఉన్నట్లే కథ. సీరియల్ ప్రకారం మొదట నా పెళ్ళికావటం ధర్మం కద. కాని అలా జరగలేదు. ముందు చెల్లి పెళ్ళి చేసారు. తరువాత తమ్ముళ్ళు చేసుకున్నారు. నన్ను వదిలేసారు. కనీం మాటవరస కన్నా ఒక్క ముక్క నన్ను అడగలేదు. వాళ్ళ సుఖం వాళ్ళు చూసుకున్నారు. అటువంటి వాళ్ళు నాకు తోడుగా ఉంటారన్న నమ్మకమేమి ?

ఈ మధ్య నా శరీరంలో జరుగుతున్న కొన్ని మార్పులు భయాన్ని కల్గిస్తున్నాయి.

తమ్ముళ్ళ గదుల్లో నుంచి ఒకటే ఇక ఇకలు పక పకలు. కొంచెం సేపటికి గుస గుసలు. అయినా నాలో ఏ స్పందనలు లేవేమిటి?

'నీ మొఖానికి శరీరంలో కోరికలు కలగటం కూడానా ? నరాలు సంవత్సరాలుగా అరచి అరచి ఎప్పుడో నిద్రాణమైపోయాయి' వెటకారంగా నా తలక్రింది దిండు నాతో అన్నది.

'చూడు ! ఏకాంత ! ఆ దిండు ముండ మాటలు పట్టించుకోకు. అది నీలోని నిరాశను, అసంతృప్తిని పెంచుతుంది. పురుషుని చేతిలో వీణ లాంటిది స్త్రీ. నరాల తీగలు ఎప్పుడు మోగించినా మధురానురాగాలు తప్పక పలుకుతాయి'. నేను కప్పుకున్న దుప్పటి నన్ను సముదాయించటానికి ప్రయత్నించింది.

దిండ్లు, దుప్పట్లు నాతో మాట్లాడు తున్నాయని ఆశ్చర్యంగా ఉందా ?

అందరూ ఉన్న పరాయి దాన్ని నేను. అటువంటి వస్తువులైతేనే నన్ను అంటిపెట్టుకుని ఉంటాయి. నమ్మించి మోసం చేయవు. అందుకనే వాటితో సంభాషించటం అలవాటు చేసుకున్నాను.

అంతేకాక ఇంకో కారణం నేను ఇంట్రావర్టు నవటం. పెళ్లి పాము నా లేగదూడ జీవితాన్ని కాటేసి, నాలోని ఉత్సాహాన్ని, చొరవను సమాధి చేసింది. భర్త లేని స్త్రీ పట్ల సమాజంలో ఉన్న ఆచార సాంప్రదాయాలు, దురభి ప్రాయాలు నాలోని అజ్ఞాత వాంఛల్ని కట్టడి చేసాయి. తోటి ఆడవారి అవమానపు మాటలు, అనుమానపు చూపులు నన్ను మనుషులతో మాట్లాడే అదృష్టాన్ని నోచుకోకుండా చేసాయి.

'చూడు ! ఏకాంత ! నువ్వు ఏకాకితనం సమస్యను భూతద్దంలో నుంచి చూసి భయపడుతున్నావు. గట్టిగా మాట్లాడితే ఈ ప్రపంచంలో అందరూ ఏకాకులే ! జీవితంలో స్వార్థం, వేగం పెరిగి, జీవితమే సంక్లిష్టమై

పోయి సంకోభ దిశలో ప్రయాణిస్తుంది. రక్త సంబంధీకులకే ఒకరి గురించి ఒకరిని పట్టించుకునే సమయము, శక్తి లేకుండా పోయాయి. అటువంటిది భర్త జీవితాంతం తోడుగా ఉంటాడని ఎలా నమ్ముతున్నావు ? ఒకసారి నీ చుట్టూ ఉన్న భార్యాభర్తల్ని పరిశీలించి చూడు. ప్రేమ ముసుగులో నటన కన్పిస్తుంది. సమాజంలో గౌరవం కొరకు భర్త, తన రక్షణ కొరకో, పిల్లల భవిష్యత్తు గురించో భార్యా పోటాపోటీగా నటించేస్తుంటారు. అంతా డ్రామా!' చిన్నపాటి ఎెక్కిరిచ్చింది దిండు.

'దాని మొఖం. దాని మాటలే సరియైనవి అయితే, ఈ పాటికే ఈ వివాహ వ్యవస్థ, కుటుంబవ్యవస్థలు ఎప్పుడో విచ్ఛిన్నం అయి ఉండేవి. సరే భార్యాభర్తల సంబంధం మాయ మనుకున్నా, సంతానం కొరకైనా పెళ్ళి కావాలి కద. కనుక ఎవర్నో ఒకర్ని చేసుకో. లేకుంటే మానసిక వత్తిడి ఇంకా పెరిగిపోయి, హిస్టీరియా, హైపర్‌టెన్షన్‌లు ఎక్కువై బ్రయిన్ హేమరేజితో ఛస్తావ్ భయపెట్టింది దుప్పటి.

అడకత్తెర మధ్య ఇరుక్కున పోకచెక్క మాదిరి, నేను ఈ దిండు దుప్పట్లకు బలై పోతున్నాను. అంతర్మథనము కన్నా పెద్ద శిక్షే ముంది ? అందుకే కాబోలు ఈ మధ్య 'చచ్చిపోతే బావుణ్ణు' అనిపిస్తుంది.

రాత్రి నరకం అనుభవిస్తాను. ఉదయం స్వర్గంలా అనిపిస్తుంది. క్షణం సేపు మాత్రమే. పగటిపూట దృశ్య శ్రవణాల వలన అంతర్మథన నరకం ఖండ ఖండాలులుగా ఉంటుంది.

'డబ్బాలో ఇంకో రొట్టె పెట్టుకోరాదటే. ట్రాఫిక్ పోలీసు మాదిరి క్లాసురూములో ఆరు గంటలు నిలబడి చావాలి కద'. అమ్మ మాటలు పట్టించుకోకుండా స్కూలుకు బయలుదేరాను.

ఈ మధ్య కాలం ఎందుకనో బాగా విసుగనిపిస్తుంది. చూసిన ముఖాల్నే చూసి చూసి, నడిచిన రోడ్లెంటే నడిచి నడిచి, కన్పించిన ఇండ్లే కనిపించి కనిపించి, అసలు ఈ ఊరంటేనే ఎలర్జీగా అన్పిస్తుంది. అండమాన్ అయినా బ్రహ్మాండంగా ఉంటుంది అన్పిస్తుంది. జీవితంలో చిన్న మార్పన్నా లేకుండా సాగిపోతూ ఉంటే ఇలానే అన్పిస్తుంది అనుకుంటాను.

'గుడ్ మార్నింగ్ టీచరు' పిల్లల పలకరింపుతో స్టాఫ్ రూములోకి నడిచాను. ప్యూను చేతిలో ఉత్తరం పెట్టాడు.

ఆశ్చర్యంగా ఉందే. ఎప్పుడూ వ్రాయని చెల్లి భర్త నుంచి నాకుత్తరం వచ్చిందేమిటి? కుతూహలంగా చదివేను.

'వదిన గారికి, మీ అనుమతి లేకుండా మీకు తెలియకుండా మీ పర్సనల్ విషయంలో జోక్యం చేసుకున్నందుకు, ముందుగా నన్ను క్షమించమని వేడుకుంటున్నాను.

మీ చెల్లెలు ద్వారా మీ గురించి తెలుసుకొన్నాను. మీరెంత కన్పించనీకుండా ప్రయత్నించినా, మీ నవ్వు మొఖం వెనుకదాగి ఉన్న బాధను చూడలిగాను. మీకు సహాయము చేయాలనుకున్నాను. మీకు సరిజోడు వరుడి కొరకు ప్రయత్నించి విఫలమయ్యాను. మిమ్మల్ని ఏ డైవోర్సునో, విడోవరో లేదా ఎవరన్నా రెండవపెళ్ళి చేసుకోవాలి. దాదాపుగా ఇటు వంటి పార్టీలన్నీ చాలా అపాయకరంగా ఉంటున్నాయి. కిరోసిన్ నెత్తిన కుమ్మరించి అమానుషంగా భార్యల్ని కాల్చి చంపుతున్న భర్తలు కొందరైతే, శాడిస్టిక్ ప్రవృత్తితో హింసించి భార్యలు ఆత్మహత్యలు చేసుకోవటానికి కారకులుగా ఇంకొందరు భర్తలు. మరి కొందరైతే శారీరక మానసిక వికలాంగులు.

మీకు, మీ వయస్సుకు తగిన మంచి సంబంధము కాలామే చూపగలదేమో ! ప్రస్తుతమైతే పెళ్ళి, మీకు ఇంతకన్నా బెటర్ లైఫ్‌ను ఇవ్వకపోగా, ఉన్న స్వేచ్ఛను హరిస్తుంది.

ఈ ఉత్తరము మిమ్మల్ని నిరాశ పరుస్తుందని తెలుసు. అయినా వాస్తవ పరిస్థితిని మీరు తెలుసుకోవాలని వ్రాసాను. ఉంటాను. సెలవ్.

తెల్లని ఆకాశంలో అస్తమించే ఎర్రని సూర్యుడ్ని చూస్తుంటే ఎందుకో ధైర్యంగా అనిపిస్తుంది. స్కూలు నుంచి ఇంటికి వస్తూ ఆకాశాన్ని పరిశీలించటం నాకు అలవాటు

ఏమిటబ్బా ! ఆ పెద్దమోరి మీద జనం జాతరలా నిలబడి కాలవలోకి చూస్తున్నారు. ఆ పెంటవాసన భరించలేక, మోరిబ్రిడ్జి మీదకు రాగానే పరుగెత్తుకుంటూ నడుస్తారు కద. ఈ రోజు ఏమైంది ఈ జనానికి !

ఏదో వింత విషయాన్ని మాట్లాడుకుంటున్నట్లు జనం విభిన్నంగా కనిపిస్తున్నారు.

'అది ఆడదై ఉండి ఉండదు. రాకాసి ముండై ఉంటుంది. ఒళ్ళు కొవ్వెక్కి నెల తప్పి ఉంటుంది. పాపం భూమ్మీద పడగానే, ఈ చెత్తకుప్పల మధ్య విసిరేసి, చీర దులుపుకుని, చక్కా పోయుంటుంది. బొడ్డు పేగును కూడా వేరు చేయలేదు'. గుంపులో నుంచి ఓ గోవిందయ్య మాటలు విన్పించగా, అసంకల్పితంగా క్రిందికి చూసాను.

తెల్ల బట్టలో చుట్టి ఉన్న ఎర్రటి మాంసం ముద్ద, మురికి కాలువ ఒడ్డున పెంటకుప్పల మధ్య అచేతనంగా పడి ఉన్నది. ఆ మాంసంముద్ద పైభాగాన చిన్నిముక్కు, చిన్ని చిన్ని కళ్ళు, చిన్న నోరు కన్పిస్తున్నాయి. పందులు, కుక్కలు దాని చుట్టూ మూగి ఉన్నాయి. జనం వాటి మీద రాళ్ళు రువ్వుతున్నారు. లేకుంటే ఆ పసిదేహాన్ని నోటకరచుకుని తుప్పల్లోకి ఎప్పుడో ఈడ్చుక పోయేవి !

ఆకలి మీదున్న బక్కచిక్కిన గజ్జి కుక్కొటి రాళ్ళదెబ్బలు తింటూనే ఆ పసి శరీరాన్ని సమీపించి, సొళ్ళు కారుతున్న తన పొడవాటి నాలుకతో బిడ్డ మొఖాన్ని నాకింది. రుచిగా అన్పించిదేమో నోటకరచుకుంది.

ఆశ్చర్యం. 'కుయ్ ... కుయ్' మనే శబ్దంతో పాటు ఆ మాంసం ముద్దలో చిన్న కదలిక !

జనంలో ఒకటే గోల, కేకలు.

'బిడ్డ చావలేదు. బ్రతికే ఉంది' ని అరుస్తూ, గజ్జికుక్క మీద రాళ్ళు రువ్వారు. అది పసి దేహాన్ని జారవిడిచింది. పందుల్ని కుక్కల్ని దూరంగా తరిమారు.

పసి కందును మాత్రం ఎవరూ సమీపించటం లేదు !

పై నుంచి సినిమాను చూస్తున్నంత ఉద్వేగంగా చూస్తున్నారు ! ఎంతటి హేయమైన, దౌర్భాగ్యమైన దృశ్యమది !

నా మనస్సు మాత్రం కకావికలం అయిపోయింది. ఎవరో నా హృదయాన్ని చేత్తో పట్టి పిసుకుతున్న భావన. పసిబిడ్డడి ఏడుపు ఏనుగు ఘీంకారంలా నా చెవుల్లో ప్రతిధ్వనిస్తున్నట్లుగా ఉంది.

(మిగతా 67 పేజీలో)

సమాజాన్ని నిర్మించుకునే నైతిక బలం లభిస్తుంది.

ఈ నూతన సమాజానికి కేవలం మానవత్వాన్ని పరిగణించే సిద్ధాంతమే పునాది కావాలని ప్రబోధించాడు. కవిరాజు భగవద్గీతలో! వర్ణము జాతి, భాష అనే అడ్డుగోడలు తొలగి మానవజాతిలోని ఏకత గుర్తింపబడాలి! దాన్ని మించిన ధర్మం లేదు. భగవద్గీతలో నాయుని చేత యీ మాటలనిపిస్తాడు :

"స్వపరపక్ష భేదభావంబు నీవంటి వానికుండు"
(నాకు లేదు)
"ఒక్క భాషప్రియంబు కొండొక్క భాష
విప్రియమ్మ్మ నాకనుమాట వెగటు మాట".

ఇక విశ్వరూపం సందర్శనయోగంలో, భగవంతుడనే వాడుంటే అతనికి మానవు లందరూ సమమే అనే భావం స్పష్ట పడునట్లు బాల చంద్రునిచేత అనిపిస్తాడు.

యవన పహ్లవ బర్బరద్రవిడ ..
హూణ, నీగ్రో,చీన .. నిఖిలజాతు
లన్ని నీ యందె కువకువలాడుచుండె.

కొందరు ముఖం నుండి పుట్టటం గాని, మరికొందరు పాదాల్లో పుట్టటం గానీ లేదు !

ఆచార యవనికాభ్యాంతరమున మ్లేచ్ఛబుద్ధితో దాగుచు,
స్పర్శదోషంబు, దృష్టి దోషంబటందు
బతితమై పోవుచున్న

జాతిని పై సిద్ధాంతాల మీద పునస్సృష్టి చేయటమే కవిరాజు సంకల్పం ! ఆ ఆదర్శంతోనే కలంపట్టి, అభివృద్ధి నిరోధక శక్తులపై యుద్ధం ప్రకటించి వాని పునాదులను కదలించి 'సిద్ధార్థుడు' కాగలిగాడు.

దయానందుని, గాంధీని నాస్తికులుగా మతద్రోహులుగా, దేశద్రోహులుగా పరిగణించి హత్యచేసిన ఛాందసులు కవిరాజును గౌరవిస్తారని ఆశించటం కంటె పొరబాటు మరొకటుండదు. చివికిన భావాలతో సంప్ర దాయాలతో జన్మహక్కులతో వర్ణ వైషమ్యాలతో ప్రగతికి ప్రతిబంధకమైన హిందూ సామాజిక వ్యవస్థపై విప్లవ ధ్వజమెత్తాడు కవిరాజు. ఆ వ్యవస్థలోనే తమ మనుగడ ముడిపడి యున్నదనీ, అది నశిస్తే తమ సంస్కృతికే ముప్పురాగలదనీ పొరబాటుగా భావించారు అగ్రవర్ణాలు. ఆ పొరబాటే కారణంగా. కవి రాజును బ్రహ్మద్వేషిగా చిత్రించి దూషించారు. సమాజ అభ్యున్నతి నాశించి ప్రారంభించిన ఈ మహోద్యమానికి నాయకత్వం వహించి విజయం సాధించవలసిన విద్యావంతులైన అగ్రవర్ణాలు ఉద్యమ అవరోధకులగుట శోచనీయం !

కవిరాజు ఉద్యమం విజయవంతం కావడానికి పలువురు కవిరాజులు అవసరం. ఆంధ్రదేశంలో కవులకు కొదువలేదు. కానీ వీరిలో "నరమేధంచేయాలనీ నరరక్తం త్రాగాలనే" ఆటవిక ప్రవృత్తితో ఆనందించే వారేగాని ప్రజలలో మానవత్వం ప్రబోధించి అభ్యుదయ పథాన నడిపింపగల సమర్థులు తక్కువ. కవిరాజే అన్నాడు :

"కవుల స్వాతంత్ర్యమో మంట గలిసి పోయె
బొట్టకూటికి వఋవట్లు పుట్టినపుడె ;
అడ్డమైన దేవుర గొట్టు నాశ్రయించు'

కవులు సమాజానికి ప్రగతిశీలమైన శాసన నిర్మాతలెట్లు కాగలరు ? మన కవులు తమ బాధ్యతను గుర్తించి, శివకవులు,వేమన, కవిరాజుల సంప్రదాయాలను నిలబెట్టి నూతన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కాగలరని ఆశిద్దాం !

( 52 పేజీ తరువాయి)

నాలో నాకే గుస గుసగా అంతర్వాణి వినిపించసాగింది. 'భగవంతుడు నీలాంటి వాళ్ళ కోసమే అలాంటి అనాథ పసిబిడ్డల్ని భూమ్మీదకు విసిరేస్తుంటాడు. వాళ్ళ పోషణలో, సేవలో మీలాంటి జీవితాలకో సార్థకత కలుగుతుంది'.

భగవంతుడు అంతర్వాణి వాహిక ద్వారా తన సందేశాన్నిచ్చినట్లు భావన కల్గింది. అంతే, రాముని వింటి నుంచి సంధించి వదిలిన బాణంలా రెండే అంగల్లో పసికందును చేరాను. ఆ బిడ్డను చేతుల్లోకి తీసుకుని, గుండెలకు హత్తుకున్నాను. ఏకాకిననే అసంతృప్తి స్థానంలో అనిర్వచనీయ ఆనందము కలుగుతుండగా, తృప్తిగా ముందుకు అడుగులు వేసాను.

